# హస్తినాపురంలో ఘోర రోడ్డు ప్రమాదం

## బైక్‌ను ఢీకొట్టి 100 మీటర్లు ఈడ్చుకెళ్లిన కారు

## ఇద్దరు బీటెక్ స్టూడెంట్స్ స్పాట్ డెడ్

హైదరాబాద్ ఏప్రిల్ 8 ( ప్రజా జ్యోతి ) : వ-నస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని హస్తినాపురంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మద్యం మత్తులో ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న వ్యక్తిని, బైక్?పై వెళ్తున్న మరో ఇద్దరు యువకులను హోండా సిటీ కార్ ఢీకొట్టింది.బైక్?ను దాదాపు 100 మీటర్లు ఇడ్చుకెళ్ళి అనంతరం కారు పల్టీలు కొడుతూ రోడ్డుపై బోల్తా పడింది. ఈ ఘటనలో






జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
గురువారం 9, ఏప్రిల్ 2026 www.prajajyothinews.com పేజీలు :10




# 2047 కల్లా సోయాబీన్ లో 40 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాధించాలనే లక్ష్యం

రాజేంద్రనగర్, ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి) 2047 కల్లా సోయాబీన్ లో 40 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాధించాలనే లక్ష్యం అని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్ పేర్కొన్నారు.సోయాబీన్ పంట పై 56వ అఖిలభారత సమన్వయ పరిశోధన పథకం వార్షిక సమావేశాలు రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఇండోర్ లోని జాతీయ సోయాబీన్ పరిశోధనా సంస్థ సంయుక్తంగా ఈ సమావేశాలను నిర్వహిస్తోంది. ఈ సమావేశాల రెండవ రోజున రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని, అలాగే సోయాబీన్ పంట విస్తీర్ణం పెంపునకు కూడా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని వివరించారు.



# తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసిన కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 8(ప్రజా జ్యోతి) కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ గాంధీభవన్లో తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి ఇటీవల ప్రకటించిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీ మరియు త్వరలో ప్రకటించబోయే డివిజన్ కమిటీలపై వారు చర్చించారు, నియోజకవర్గంలో పార్టీ బలోపేతంపై తీసుకోవలసిన అంశాలపై మహేష్ కుమార్ గౌడ్ పలు సలహాలు సూచనలు చేశారు.అదేవిధంగా రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచే విధంగా కృషి చేయాలని కోరినట్లు మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ తెలిపారు.

## రైతులకు లాభసాటి పంటలపై

# అవగాహన కల్పించాలి

### - కలెక్టర్ దీపక్ తివారీ



వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 08(ప్రజా జ్యోతి): రైతులు లాభసాటి పంటలను సాగు చేసుకునేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అధికారులను ఆదేశించారు. బుధవారం కోటపల్లి మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. ఉద్యానవన పంటల సాగుకు రైతులను ప్రోత్సహించడంతో పాటు, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను పూర్తిగా వినియోగించుకునేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. క్షేత్రస్థాయిలో ఆరబెట్టిన పసుపు, ఫామాయిల్ పంటలను ఆయన పరిశీలించారు

# నియోజకవర్గంలో డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీ



బోయిన్ పల్లి, ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి): కంటోన్మెంట్ నియోజకవర్గంలోని మారేడ్‌పల్లి, సిల్వర్ కాంపౌండ్ ప్రాంతాల్లో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ బుధవారం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి మరియు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి బాలంరాయిలోని క్లాసిక్ గార్డెన్స్‌లో జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే శ్రీగణేష్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ తమ సొంత స్థలాలను ప్రభుత్వానికి డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం కోసం ఇచ్చి ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న

# టీం ఏఎన్ఆర్ ఆధ్వర్యంలో ఘనంగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**- మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎలిమినేటి నరసింహారెడ్డి**
**- అభినందించిన మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్**



**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి)** తుర్కయంజాల్ మున్సిపాలిటీ 53,56 డివిజన్ ల పరిధిలోని మన్నెగూడ శివాజీ క్రికెట్ గ్రౌండ్ లో బుధవారం టీం ఏఎన్ఆర్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి పార్టీ ఇన్చార్జి అందెల శ్రీరాములు, బిజెపి రంగారెడ్డి జిల్లా రూరల్ జిల్లా నాయకులు నారాయణ యాదవ్, దేవేందర్ విచ్చేసి క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభించడం. ఈ సందర్భంగా మాజీ పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన తుర్కయంజాల్ మున్సిపాలిటీ బిజెపి పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహారెడ్డి అభినందనీయులన్నారు. యువత క్రీడల పట్ల ఆసక్తి చూపడం అభినందనీయమని, ఇటువంటి టోర్నమెంట్లు యువ క్రీడాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించుకునేందుకు మంచి వేదికగా నిలుస్తాయి అన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, జట్టు భావన, ఆరోగ్యకరమైన పోటీ స్ఫూర్తి పెంపొందుతాయని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఖేలో ఇండియా ద్వారా క్రీడాకారులను ప్రోత్సహిస్తునడంతో క్రీడారంగంలో భారత్ ఎన్నో అద్భుతాలు సృష్టిస్తుందన్నారు. యువతలో ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న ఎలిమినేటి నరసింహారెడ్డి, ఏఎన్ఆర్ టీం మంచి కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. అనంతరం అందెల శ్రీరాములు మాట్లాడుతూ నేటి యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి క్రీడలు ఎంతో దోహదపడతాయి అన్నారు. యువతలో క్రీడా స్ఫూర్తిని నింపాలన్న గొప్ప ఆలోచనతో ఇలాంటి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న ఎలిమినేటి నరసింహారెడ్డి ఆలోచన గొప్పదన్నారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించి గొప్ప నాయకుడిగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.

# 2047 కల్లా సోయాబీన్ లో 40 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాధించాలనే లక్ష్యం

**- సోయాబీన్ ఉత్పాదకతలో అగ్రస్థానంలో తెలంగాణ**
**-రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్**
**- రెండో రోజు సమావేశాలకు ముఖ్య అతిథిగా హాజరైన వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్**
**- సోయాబీన్ పంట పరిశోధనలు, సాగుపై పిజెటిఎయులో ప్రారంభమైన 3 రోజుల వార్షిక సమావేశాలు**






**రాజేంద్రనగర్, ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి)** 2047 కల్లా సోయాబీన్ లో 40 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాధించాలనే లక్ష్యం అని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్ పేర్కొన్నారు. సోయాబీన్ పంట పై 56వ అఖిలభారత సమన్వయ పరిశోధన పథకం వార్షిక సమావేశాలు రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఇండోర్ లోని జాతీయ సోయాబీన్ పరిశోధనా సంస్థ సంయుక్తంగా ఈ సమావేశాలను నిర్వహిస్తోంది. ఈ సమావేశాల రెండవ రోజున రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని, అలాగే సోయాబీన్ పంట విస్తీర్ణం పెంపునకు కూడా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని వివరించారు. పంటల మార్పిడిలో భాగంగా ప్రత్యామ్నాయ పంటగా సోయాబీన్ సాగును ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. సోయాబీన్ పంట ఉత్పాదకతలో తెలంగాణ రాష్టం ముందంజలో ఉన్నప్పటికీ, పంట విస్తీర్ణంలో కొంత వెనుకబడి ఉందని, 2047 కల్లా సోయాబీన్ విస్తీర్ణం కూడా గణనీయంగా పెంచేందుకు తగిన కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. సోయాబీన్ పంటలో అధిక దిగుబడి, ఉత్పాదకత నిచ్చే వంగడాల రూపకల్పన జరగాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. తద్వారా రైతులకు ఆదాయం పెరగడానికి అవకాశం ఏర్పడుతుందని అన్నారు. అలాగే వాతావరణ మార్పులను తట్టుకునే వంగడాల అభివృద్ధి ఎంతో అవసరమని, అధిక నీటి ఒత్తిడిని తట్టుకునే రకాల రూపకల్పన కూడా సోయాబీన్ లో అవసరం ఉందని ఆయన వివరించారు. ఈ మూడు రోజుల సమావేశాల్లో వచ్చే సూచనలను రాష్ట్రప్రభుత్వం స్వీకరిస్తుందని చెప్పారు. సోయాబీన్ అఖిల భారత సమన్వయ పథకం ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ కే హెచ్ సింగ్, ప్రాజెక్ట్ పురోగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రపంచంలో సోయాబీన్ విస్తీర్ణం ఉత్పత్తిలో భారతదేశం ఐదవ స్థానంలో ఉందని, అయితే, ఉత్పాదకతలో మాత్రం వెనకబడి ఉందని తెలిపారు. సోయాబీన్ పంట సాగులో 1999 వ సంవత్సరం గోల్డెన్ పీరియడ్ అని చెప్పవచ్చని, ఆ ఏడాది ఎంతో పురోగతిని సాధించినట్లు వివరించారు. సోయాబీన్ సాగులో అనేక ఒడిదుడుకులు ఉన్నాయని, ఒక స్థిరత్వాన్ని చేరుకోలేకపోతున్నట్లు తెలియజేశారు. సోయాబీన్ ఉప ఉత్పత్తులను కేవలం పశుదానాగా మాత్రమే వాడుతున్నారని, అయితే ఇది ప్రోటీన్ రూపంలో ఆహారంగా పొందడానికి అనుకూలమని, ఇందులో ఎన్నో పోషకాలు ఉన్నాయని ఆయన తెలిపారు. సోయాబీన్ పంట సాగు వల్ల భూసారం పెరగడమే కాకుండా, ప్రకృతి వైపరీత్యం తట్టుకునే సహజత్వాన్ని కలిగిన గుణం ఉందని వివరించారు. పంట విస్తీర్ణం పరంగా తెలంగాణ వెనుక బడి ఉన్నప్పటికీ, ఉత్పాదకతలో మాత్రం ముందంజలో ఉందని వివరించారు. 2047 సంవత్సరాని కల్లా దేశంలో40 మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని సాధించడమే కాకుండా, 30 క్వింటాళ్ల ఉత్పాదకతను సాధించేందుకు లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారతనూనె గింజల పరిశోధన సంస్థ సంచాలకులు డాక్టర్ ఆర్కే మాతూర్, మాజీ వైస్ ఛాన్సలర్ ఎస్ కె రావు ,తదితరులు పాల్గొన్నారు.

# మూర్ఛ వ్యాధితో వ్యక్తి మృతి

**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి)** మూర్ఛ వ్యాధితో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన అబ్దుల్లాపూర్ మెట్టు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ మాధవరావు తెలిపిన వివరాల ప్రకారం అబ్దుల్లాపూర్ మెట్టు నుండి ఎల్బీనగర్ వైపు వెళ్తున్న ఆటోలో తెలుపు రంగు చొక్కా, నీలిరంగు పాయింట్ ధరించిన గుర్తు తెలియని ఒక వ్యక్తి(60) సంపూర్ణ హోటల్ కు ఎదురుగా ఉన్న హెచ్పి పెట్రోల్ బంక్ వద్ద ఆటో ఎక్కాడు. పెద్ద అంబర్పేట్ భారత్ పెట్రోల్ బంక్ వద్దకు ఆటో చేరుకుంటున్న సమయంలో సదరు వ్యక్తికి మూర్ఛ వచ్చి విలవిల కొట్టుకోవడం ఆటో డ్రైవర్ గమనించాడు. వెంటనే అతడిని వనస్థలిపురం లోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా డ్యూటీలో ఉన్న వైద్యులు అతని పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి ఇన్స్పెక్టర్ వై అశోక్ రెడ్డి పర్యవేక్షణలో దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై మాధవరావు తెలిపారు. ఇతడి ఆచూకీ ఎవరికైనా తెలిస్తే అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని ఆయన తెలిపారు.



# మెగా ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన ముద్దం నరసింహ యాదవ్

**-అస్మత్‌పేట్ 264వ డివిజన్‌లో 394 మందికి వైద్యపరీక్షలు**






**బోయిన్ పల్లి, ఏప్రిల్ 08.(ప్రజా జ్యోతి):** అస్మత్‌పేట్ 264వ డివిజన్ పరిధిలోని సాయి సాగర్ ఎంక్లేవ్, మానసరోవర్ హైట్స్ మెయిన్ రోడ్‌లో ఆశామిత్ర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఓల్డ్ బోయిన్ పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ప్రారంభించారు. ఈ శిబిరాన్ని ట్రస్ట్ నిర్వాహకులు సతీష్ పాస్టర్ మరియు మెర్సీ ఆధ్వర్యంలో నిర్వహించారు. శిబిరంలో యశోద ఆస్పత్రి మరియు మెడ్విన్ ఆస్పత్రి డాక్టర్ల బృందం పాల్గొని ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ జాన్ పాల్ (జనరల్ ఫిజీషియన్), డాక్టర్ శ్రావణి (గైనకాలజిస్ట్), డాక్టర్ పల్లవి (జనరల్ ఫిజీషియన్), డాక్టర్ బాజీ (ఆర్థో), శాలిని ఐ స్పెషలిస్ట్ బృందం ప్రజలకు వివిధ ఆరోగ్య పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 394 మంది ప్రజలు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కౌన్సిలర్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు




**మేడ్చల్, ఏప్రిల్ 8 (ప్రజాజ్యోతి):** చలివేంద్రం ఏర్పాటు చేయడం ద్వారా వేసవిలో ఎంతోమంది దాహార్తిని తీర్చడం ఓ మంచి కర్తవ్యమని ఎల్లంపేట మున్సిపాలిటీ 6వ వార్డు కౌన్సిలర్ గుమ్మడిదల మహేశ్వరి రాజేష్ అన్నారు. బుధవారం వార్డు పరిధిలోని మెడిసిటీ చౌరస్తాలో కౌన్సిలర్ మహేశ్వరి రాజేష్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. వేసవికాలం కావడంతో అటుగా ప్రయాణించే వ్యక్తులకు, అక్కడి ప్రజలకు దాహార్తిని తీర్చే ప్రయత్నంలో భాగంగానే తమవంతుగా చలివేంద్రాన్ని ప్రారంభించామని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గుమ్మడిదల మహేశ్వరి రాజేష్, అన్నం వెంకటేష్, ఆకుల నాగరాజు, గువ్వ సురేష్, పిల్లి రాజు, పిల్లి సాయి, వినోద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు తెలుసుకున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

**అన్నా నగర్‌లో మంచినీటి సమస్యపై అధికారులకు ఆదేశాలు**



**బోయిన్ పల్లి, ఏప్రిల్ 08.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ గణేష్ బుధవారం పలువురు స్థానిక ప్రజలు ఆయన నివాసంలో కలిసి తమ సమస్యలను వివరించారు. నియోజకవర్గంలోని వార్డు--3 అన్నా నగర్ ప్రాంతంలో నెలకొన్న మ చినీటి సమస్యను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అలాగే 108 బజార్ ప్రాంతానికి చెందిన మహిళలు తమ ప్రాంతంలో ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే శ్రీగణేష్ వెంటనే సంబంధిత కంటోన్మెంట్ బోర్డు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇదిలా ఉండగా, పలువురు స్థానికులు తమ కుటుంబ శుభకార్యాలకు ఆహ్వానాలు అందించడంతో ఎమ్మెల్యే వాటిని సాదరంగా స్వీకరించారు.

## తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసిన కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 8(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ గాంధీభవన్లో తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి ఇటీవల ప్రకటించిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీ మరియు త్వరలో ప్రకటించబోయే డివిజన్ కమిటీలపై వారు చర్చించారు, నియోజకవర్గంలో పార్టీ బలోపేతంపై తీసుకోవలసిన అంశాలపై మహేష్ కుమార్ గౌడ్ పలు సలహాలు సూచనలు చేశారు. అదేవిధంగా రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచే విధంగా కృషి చేయాలని కోరినట్లు మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ తెలిపారు..

## ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్నాం: బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 8(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రజల సంక్షేమం, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే పరమావధిగా పనిచేస్తున్నామన్నారు.

## హస్తినాపురంలో ఘోర రోడ్డు ప్రమాదం

### బైక్‌ను ఢీకొట్టి 100 మీటర్లు ఈడ్చుకెళ్లిన కారు

### ఇద్దరు బీటెక్ స్టూడెంట్స్ స్పాట్ డెడ్





**హైదరాబాద్ ఏప్రిల్ 8 ( ప్రజా జ్యోతి ) :** వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని హస్తినాపురంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మద్యం మత్తులో ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న వ్యక్తిని, బైక్?పై వెళ్తున్న మరో ఇద్దరు యువకులను హోండా సిటీ కార్ ఢీకొట్టింది. బైక్?ను దాదాపు 100 మీటర్లు ఇడ్చుకెళ్ళి అనంతరం కారు పల్టీలు కొడుతూ రోడ్డుపై బోల్తా పడింది. ఈ ఘటనలో బైక్?పై ఉన్న యువకులిద్దరూ అక్కడికక్కడే మృతి చెందగా నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలై పరిస్థితి విషమంగా ఉంది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడ్డ వ్యక్తిని ఆసుపత్రికికి తరలించారు. ప్రమాదం చేసిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మృతి చెందిన యువకులిద్దరూ మహావీర్ ఇంజనీరింగ్ కాలేజ్?లో ఈసీఈ సెకండియర్ చదువుతోన్న శివ, సందీప్ జోహెల్?గా గుర్తించారు పోలీసులు. శివ, సందీప్ జోహల్ మృతి చెందారని తెలుసుకున్న తోటి కాలేజీ విద్యార్థులు రోడ్డుపై ఆందోళనకు దిగారు. ప్రమాదం చేసిన వ్యక్తిని తమకు అప్పగించాలని విద్యార్థులు రోడ్డుపై బైఠాయించారు. ఈ క్రమంలో పోలీసులు, విద్యార్థులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా భారీగా పోలీసులను మోహరించారు.

## దుర్భాషల వ్యాఖ్య పోస్ట్ చేసిన నిందితుడిని పట్టుకున్న సైబర్ క్రైమ్ పోలీసులు



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో అవమానకరమైన, దుర్భాషల వ్యాఖ్యను పోస్ట్ చేసిన కేసును సైబర్ క్రైమ్ పోలీసులు, సైబరాబాద్ ఛేదించారు. దర్యాప్తు సందర్భంగా ఆ అభ్యంతరకర కంటెంట్‌ను పోస్ట్ చేసిన నిందితుడిని గుర్తించి పోలీసులు అరెస్టు చేశారు. కేసు వివరాలు... నిందితుడిని చెన్నయ్య రుంజాలా, నివాసం గుంటూరు గా గుర్తించారు. అతను ఖాళీ సమయంలో తరచుగా యూట్యూబ్‌లో రీల్స్ చూస్తుండేవాడు. ఇటీవల నటి రేణు దేశాయ్‌కు సంబంధించిన ఒక రీల్‌ను చూసిన తర్వాత, తన యూట్యూబ్ ఖాతా ద్వారా దుర్భాషలతో కూడిన అభ్యంతరకర వ్యాఖ్యను పోస్ట్ చేశాడు. నిందితుడు గుంటూరులో ఉన్న సమయంలో సైబర్ క్రైమ్ పోలీసులు అతన్ని పట్టుకుని, పట్టుకున్న కారణాలను తెలియజేసి గచ్చిబౌలి సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. పరిశీలనలో నిందితుడు ఆ వ్యాఖ్యను పోస్ట్ చేసిన మొబైల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా ప్రజలకు పోలీసులు పలు సూచనలు ఇచ్చారు. సోషల్ మీడియా వినియోగదారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి దుర్భాషలు, అపకీర్తికర లేదా అవమానకర వ్యాఖ్యలను పోస్ట్ చేయకుండా ఉండాలి. సోషల్ మీడియాలో అభ్యంతరకర కంటెంట్‌ను పోస్ట్ చేయడం చట్టపరమైన చర్యలకు దారి తీస్తు ంది. పౌరు లు డిజిటల్ వేదికలను బాధ్యత గా వినియోగించాలి మరియు సైబర్ నేరాలను సమీప సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో లేదా 1930 సైబర్ హెల్ప్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేయాలి. మరిన్ని వివ రాల కోసం సైబరాబాద్ పోలీస్ అధికారిక కమ్యూనికేషన్ ఛా నళ్లను అనుసరించండి అని తెలిపారు.

## ఇస్కాన్ సైబరాబాద్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్య ఉచిత బ్రేక్ ఫాస్ట్ సేవ ప్రారంభం

**- ట్రస్ట్ సేవలు అమోఘం, పేదల ఆకలి తీర్చడమే వీరి ధ్యేయం**

**- గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి):** ఇస్కాన్ సైబరాబాద్ ట్రస్ట్ పేదల ఆకలి తీర్చడమే వీరి ధ్యేయమనీ గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు. గోపనపల్లి లోని రంగనాథ స్వామి ఆలయం పక్కన గల ఇస్కాన్ సైబరాబాద్ టెంపుల్ వద్ద ఏర్పాటు చేసిన నిత్య బ్రేక్ ఫాస్ట్ సేవ ను బుధవారం గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేదల ఆకలి తీర్చడమే ఈ ట్రస్ట్ ప్రధాన ధ్యేయమని తెలిపారు. అనేక ప్రాంతాల్లో అన్నదాన కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలకు పౌష్టికాహారం అందిస్తూ సమాజానికి విశేష సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ప్రతిరోజు ఉదయం 09.00 గంటల నుండి 10.30 గంటల వరకు నిర్వహించబడే ఈ ఉచిత బ్రేక్ ఫాస్ట్ సేవ ద్వారా భక్తులు, స్థానిక ప్రజలు అవసరమైన వారికి పోషకాహారం అందించబడుతుంది అన్ని తెలిపారు. భవిష్యత్తులో ఈ సేవలను మరింత విస్తరించి ఎక్కువ మందికి చేరవేసేలా చర్యలు తీసుకుంటామని ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. ఈ ఉచిత బ్రేక్ ఫాస్ట్ వల్ల అనేకమంది ఆకలి బాధలు తీరుతాయని, అందుకు వీరిని అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. స్థానిక ప్రజలు ఈ సేవలను వినియోగించుకుని ట్రస్ట్ కార్యకలాపాలకు సహకరించాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ ప్రతినిధులు, స్థానిక నేతలు కార్యకర్తలు భక్తులు, పాల్గొన్నారు.

## లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఘనంగా విద్యార్థి నాయకుల ప్రమాణ స్వీకారోత్సవం




**ఉప్పల్ ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి** బుధవారం లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో విద్యార్థి నాయకుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెవరెండ్ బ్రదర్ జోసఫ్ ఆధ్వర్యంలో ఎంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెవరెండ్ బ్రదర్ జాన్ కెలరికల్ విచ్చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెవరెండ్ బ్రదర్ జోసఫ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే ఈ ఉత్సవం యొక్క ప్రధాన ఉద్దేశం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల బాలుర నాయకుడిగా సేహార్ష్ బాలికల నాయకురాలిగా భావన వివిధ విభాగాలకు చెందిన నాయకులు క్రీడా ప్రతినిధులు, ఎన్. సి. సి నాయకులు ఎంపికయ్యారు. ముఖ్యఅతిథి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరికి బ్యాడ్జీలు సాష్ లను అలంకరించి అభినందనలు తెలిపారు. నాయకులుగా ఎన్నికైన విద్యార్థులు పాఠశాల క్రమశిక్షణను కాపాడుతూ తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తామనితోటి విద్యార్థులకు ఆదర్శంగా ఉంటామని ఈ సందర్భంగా ప్రమాణం చేశారు. ముఖ్య అతిథి రెవరెండ్ బ్రదర్ జాన్ కెలరికల్ మాట్లాడుతూ పదవి అనేది కేవలం అధికారం మాత్రమే కాదు అది ఒక బాధ్యత అని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలవిద్యా సమన్వయకర్త శ్రీమతి మైథిలి ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసింది.

## తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనకు కట్టుబడి ఉంది

**- పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోంది**

**- అల్లాపూర్‌లో బండి రమేష్ పాదయాత్ర....బస్తీ సమస్యలపై స్పందన....చెరువుల పరిరక్షణకు కఠిన చర్యలు**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి) :** ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనకు కట్టుబడి ఉందని, పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ తెలిపారు. బుధవారం అల్లాపూర్ డివిజన్‌లోని రాజీవ్ గాంధీ నగర్‌లో స్థానిక నాయకులతో కలిసి ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బస్తీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటిపై స్పందించారు. చెరువుల కబ్జాలపై ఆగ్రహంపాదయాత్రలో భాగంగా మైసమ్మ చెరువు పరిసర ప్రాంతాలను పరిశీలించిన బండి రమేష్, చెరువు పూడ్చివేత, కబ్జాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చెరువును పూడ్చివేసిన వారిపైనే తిరిగి మట్టిని తరలించేలా చర్యలు తీసుకుంటామని అధికారులను హెచ్చరించారు. గత పాలకుల నిర్లక్ష్యంతో అనేక చెరువులు కనుమరుగయ్యాయని, ఇప్పుడు వాటి పునరుద్ధరణ కోసం హైడ్రా అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారని చెప్పారు. దోమల సమస్యకు పరిష్కారం మైసమ్మ చెరువులో పెరిగిన గుర్రపు డెక్కను తొలగించి, దోమల సమస్యను తగ్గించే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. డ్రైనేజీ సమస్యలపై త్వరితగతిన చర్యలు, బస్తీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని గుర్తించిన ఆయన, సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అభివృద్ధికి నిధుల కొరత లేదని, నియోజకవర్గంలో అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతాయని, నిధుల విషయంలో ఎలాంటి లోటు లేదని స్పష్టం చేశారు. ఈ పాదయాత్ర కార్యక్రమంలో తూము వేణు, విటల్ రెడ్డి, బర్కత్ అలీ, జమీర్, మస్తాన్ రెడ్డి, వాజిద్ పాషా, సఫీ, మున్నూర్, దినేష్, సుధా, గంధము రాజు, లక్ష్మణ్, ఇమ్రాన్, సోను, మొయినుద్దీన్, సుంకన్న, కనకయ్య తదితరులు పాల్గొన్నారు. బస్తీ సమస్యలపై నేరుగా స్పందిస్తూ, చెరువుల పరిరక్షణకు కఠిన నిర్ణయాలు తీసుకుంటామని బండి రమేష్ హామీ ఇవ్వడం స్థానికుల్లో ఆశలు రేకెత్తించింది.

# ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం

### - సర్పంచ్ గోటూరి రామచంద్రయ్య గౌడ్

### - ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన

**చేవెళ్ల ఏప్రిల్ 8(ప్రజా జ్యోతి):** గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేదలకు సేవ చేయడం అభినందనీయమని గ్రామ సర్పంచ్ గోటూరి రామచంద్రయ్య గౌడ్ అన్నారు. గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఆవరణలో మలక్ పేట్ యశోద ఆసుపత్రి ఆధ్వర్యంలో, సర్పంచ్ సహకారంతో బుధవారం ఈ శిబిరం జరిగింది. శిబిరంలో జనరల్ ఫిజీషియన్, ఆర్థోపెడిక్, కంటి వైద్య సేవలను అందించారు. డాక్టర్ సునీల్, డాక్టర్ అఖిల్, డాక్టర్ అశోక్ రెడ్డి గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన చికిత్సలపై సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...గ్రామంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించే కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనూష అంజన్



కుమార్, పిఎసిఎస్ డైరెక్టర్ కేసారం నరేందర్, వార్డు సభ్యులు కౌకుంట్ల జ్యోతి వెంకటేష్, జి. మల్లీశ్వరి హనుమంత్, కుమ్మరి గోపాల్, మాజీ ఉప సర్పంచ్ పి. నాగి రెడ్డి, మాజీ వార్డు సభ్యులు పి. హనుమంత్ రెడ్డి, బుద్దనోల కుమార్, సి. అశోక్, గజ్జలి యాదయ్య, బుద్దనోల కృష్ణ ప్రసాద్, గోటూరి విజయ్ కుమార్, బూర్ల కుమార్, చాకలి రాజు, బేగరి రవీందర్, టీ లక్ష్మణ్, శ్రీకాంత్ రెడ్డి తదితరులతో పాటు గ్రామ మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ శిబిరాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవడంతో నిర్వాహకులు సంతృప్తి వ్యక్తం చేశారు.

## ప్రజాసమస్యలపై నిత్యం పోరాడేది సిపిఐ పార్టీ

### - సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్




**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 8(ప్రజా జ్యోతి )** ఇంటింటికి సిపిఐ కార్యక్రమం సందర్భంగా నాలుగవ రోజు జగతగిరిగుట్ట డివిజన్ మైసమ్మ నగర్ లో ఇంటింటికి తిరిగి సిపిఐ చేసిన పోరాటాలను తెలుపుతూ ప్రజలకు కరపత్రాలను పంచడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైసమ్మ నగర్, అంజయ్య నగర్లో మంచి నీటి కోసం సిపిఐ ఆధ్వర్యంలోనే బోర్ వెయ్యించి నీటిని సరఫరా చేసి నీటి ఇబ్బందిని తీర్చింది సిపిఐ పార్టీ అని అన్నారు. అన్ని విధుల్లో విధి దీపాలను,రోడ్లను వెయ్యించామని అన్నారు. పాత ప్రజలందరికి నేటికీ సిపిఐ పార్టీ అంటే అభిమానమని,ఏ పార్టీలో ఉన్నపటికీ గూడు ను కల్పించిన చరిత్ర సిపిఐ పార్టీదని స్థానిక ప్రజలు తమ అభిప్రాయాలను తెలుపుతూ,సిపిఐ పార్టీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తుందని అలాంటి పార్టీ అధికారంలోకి వస్తే చూడాలని ఉందని తెలపడం సిపిఐ నాయకులకు స్ఫూర్తి కల్గిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వచ్చిన అభిప్రాయాలను,సమస్యలను నెరవేర్చడానికి సిపిఐ కార్యకర్తలు కృషి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,రాష్ట్ర సమితి సభ్యులు ఏసురత్నం, సహాయ కార్యదర్శి హరినాథ్ ప్రజానాట్యమండలి అధ్యక్షులు ప్రవీణ్,బాబు,సిపిఐ నాయకులు నర్సింహారెడ్డి,మల్లేశ్వ,మహేందర్,వెంకటేష్,సహదేవ రెడ్డి, కీర్తి, కొండయ్య,నర్సయ్య,వీరాస్వామి,రాజు,సామెల్,యాదగిరి,కృష్ణ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ సుచిత్రలో ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ ప్రారంభం - మహిళా సాధికారతకు మరో అడుగు



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 8(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుచిత్రలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని, ప్రజలకు తక్కువ ధరలకు నాణ్యమైన భోజనం అందించాలనే ఉద్దేశంతో ఈ క్యాంటీన్‌ను ప్రారంభించామని తెలిపారు. ఈ క్యాంటీన్‌ను మంతన్న చేతుల మీదుగా ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొంటూ, మహిళా సాధికారత దిశగా ఇది ఒక ముఖ్యమైన అడుగుగా నిలుస్తుందని, మహిళా స్వయం ఉపాధికి తోడ్పాటు అందించడం, ప్రజలకు నాణ్యమైన భోజనం అందించడమే లక్ష్యంగా ఈ క్యాంటీన్ ఏర్పాటు చేయబడింది తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు దాముని శ్రవణ్ ముదిరాజ్, బేకు శ్రీనివాస్, లక్ష్మీ చౌదరి, మైసీ శ్రీనివాస్, సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, జక్కుల మల్లేష్ యాదవ్, ముత్యం రెడ్డి, బండి శ్రీనివాస్ గౌడ్, రంగయ్య, బాలప్ప, సుజాత యాదవ్, నాగ, రేవతి, మాధురి, కూన చింటూ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేశారు.

## ఉప్పల్‌లో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఏర్పాటు దిశగా ముందడుగు

**ఉప్పల్ ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి** ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఏర్పాటు కోసం భూమి కేటాయింపు అంశంపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది ఉప్పల్ భాగాయత్ లేదా పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నిర్మాణానికి భూమి కేటాయించాలని వచ్చిన ప్రతిపాదనపై ముఖ్యమంత్రి కా ం ా ్య ల య ్ ం ం స్పందించింది. ఈ మేరకు




ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వినతిని పరిగణనలోకి తీసుకొని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. మెడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్‌కు ప్రభుత్వం సూచిస్తూ కాలేజీ స్థాపనకు అనుకూలమైన భూమి లభ్యత స్థలం ఎంపిక ఇతర సాంకేతిక అంశాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేసి తక్షణమే ప్రభుత్వానికి సమర్పించాలని కోరింది. ఈ చర్యతో ఉప్పల్ ప్రాంతంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఏర్పాటు ప్రక్రియ వేగవంతం కానుంది. విద్యార్థులకు ఉన్నత విద్యా సదుపాయాలు అందుబాటులోకి రావడం ద్వారా ప్రాంతీయ అభివృద్ధికి తోడ్పడనుంది.

## బాలానగర్‌లో సేవామూర్తి శ్రీహరి జన్మదినాన్ని పురస్కరించుకుని మజ్జిగ పంపిణీ

**బాలానగర్, ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలోని స్థానిక దుర్గ మాత ప్రాంగణంలో బుధవారం శ్రీహరి తల్లిదండ్రుల సమక్షంలో మానవతా విలువలకు ప్రతీకగా నిలిచే ఓ సేవా కార్యక్రమం హృద్యంగా జరిగింది. ఓం శ్రీ సాయిరాం జ్యూస్ సెంటర్ ఆధ్వర్యంలో బాలానగర్ దుర్గమ్మ గుడి సమీపంలో జ్యూస్ సెంటర్ యజమాని కుమారుడు శ్రీహరి తన జన్మదినాన్ని ప్రత్యేకంగా జరుపుకుంటూ పాదచారులు, వాహనదారులకు చల్లటి మజ్జిగ పంపిణీ చేశారు. ప్రస్తుతం వేసవి ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ఈ చల్లటి మజ్జిగ పంపిణీ కార్యక్రమం ప్రజలకు ఎంతగానో ఉపశమనం కలిగించింది. దుర్గమ్మ గుడి వద్దకు వచ్చిన భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని మజ్జిగను స్వీకరించి శ్రీహరిని ఆశీర్వదించారు. చిన్న వయసులోనే ఇలాంటి సేవా భావాన్ని అలవరచుకున్న శ్రీహరిని స్థానికులు ప్రశంసిస్తూ అతని తల్లిదండ్రులను కూడా అభినందించారు. "పిల్లలలో సేవా గుణం పెంపొందించడం ఎంతో అవసరమని శ్రీహరి వంటి బాలలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తారు" అని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం ద్వారా జన్మదిన వేడుకలను



వినోదానికి పరిమితం చేయకుండా, సమాజానికి ఉపయోగపడే విధంగా జరుపుకోవాలని మంచి సందేశం వెళ్లింది. శ్రీహరి చేపట్టిన ఈ చిన్న ప్రయత్నం, పెద్ద స్ఫూర్తిగా మారాలని స్థానికులు ఆకాంక్షించారు.

## సామాజిక భవనంలోకి ఈఎస్ఐ డిస్పెన్సరీని తరలించడాన్ని విరమించుకోవాలి

### - సీపీఐ మండల కార్యదర్శి జి. కృష్ణ

**బాలానగర్, ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలోని రాజు కాలనీకి ఈఎస్ఐ డిస్పెన్సరీని తరలించడాన్ని విరవి ంచుక ోవాలని



బాలానగర్ రాజు కాలనీ వద్ద సీపీఐ మండల కార్యదర్శి జి. కృష్ణ బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుండి ప్రజలకు ప్రతి కార్యక్రమానికి ఎంతో అవసరంతో ఉన్న రాజు కాలనీ కమ్యూనిటీ హాల్ ను ఈఎస్ఐకి అప్పగిస్తున్నారని వార్తలు వస్తున్నాయని, కాబట్టి ఆ నిర్ణయాన్ని రాష్ట్రం ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని అక్కడ నివసించే పేద, మధ్యతరగతి కుటుంబానికి చెందిన పెళ్లిళ్లు, ఫంక్షన్లు, చిన్న చిన్న కార్యక్రమాలకు గత 40 సంవత్సరాలు నుండి సేవలందిస్తున్న ఈ సామాజిక కమ్యూనిటీ ఈఎస్ఐ కు అప్పగించటం దురదృష్టకరమైన విషయమని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు రాష్ట్రప్రభుత్వం ఆ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజు కాలనీ స్థానికులతో పాటు పార్టీ సభ్యులు కె. మనోచారి, గంగన్న, ఉమాదేవి, రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్లకు అండగా ఉంటా

### -ఉప్పల్‌లో సీనియర్ సిటిజన్ భవనం ప్రారంభం

### - మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి** సీనియర్ సిటిజన్లకు అన్ని వేళలా అండగా ఉంటామని ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఏ ఒక సీనియర్ సిటిజన్లకు ఏ అవసమున్నా ఏ విధమైన సమస్య ఉన్నా అండగా ఉంటామన్నారు ఉప్పల్ గొల్డెన్ బర్డ్స్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ నూతన భవనాన్ని మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు ఉప్పల్ సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేకంగా ఒక భవనం ఉండాలని భావించినట్టుగా ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు దీంతోనే ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డి చొరవతో స్థలాన్ని కేటాయించి భవనాన్ని నిర్మించినట్టుగా గుర్తు చేశారు. రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి సీనియర్ సిటిజన్ల కోసం ప్రత్యేక చట్టాన్ని కూడా తెచ్చారన్నారు. ఉద్యోగులైన కొడుకులు తల్లిదండ్రులను చూసుకోకపోతే నేరుగా వారి జీతం నుంచే 15శాతం తల్లిదండ్రులకు వచ్చేలా చట్ట రూపకల్పన జరిగిందన్నారు. ఈ చట్టం సీనియర్ సిటిజన్లకు రక్షణ కవచంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఉప్పల్ గోల్డెన్ బర్డ్స్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు మేకల రామ్ రెడ్డి ప్రధాన కార్యదర్శి యన్ వెంకటయ్య గౌడ్ కోశాధికారి వెంకటేశం ఉపాధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి దుబ్బ లక్ష్మా రెడ్డి సి మనోహర్ ఎస్ నరసింహ రెడ్డి డి లింగ రెడ్డి జి విజయ రావు సల్ల మల్ల రెడ్డి మేకల వెంకట్ రెడ్డి షమీర్పేట్ యది రెడ్డి డి రామస్వామి శమీర్పేట్ ధర్మ రెడ్డి గోనె ప్రభాకర్ రెడ్డి ఎం శ్రీనివాస్ టీ జ్ఞానేశ్వర్ రావు ఎక్జిక్యూటివ్ మెంబర్స్ వాకిటి బుచ్చి రెడ్డి మందుముల అంజి రెడ్డి లక్ష్మి నరసయ్య సదానంద్ రెడ్డి పాండు రంగం టీ వీరేశం బి కుమారస్వామి బి రామయ్య గౌడ్ ఎం కృష్ణ రావు కొల్లు ఇలయ్య ఎం కృష్ణయ్య ఎన్ కృష్ణ రెడ్డి భిక్షపతి ఎన్ రగురామయ్య బి నారాయణ పాపి రెడ్డికె సత్యనారాయణ వి రామ్ రెడ్డి కె వెంకటేశం మేకల స్వరూప ఎస్ వెంకటమ్మ సుశీల సంధ్య రేఖ కె శ్రీవాణి కె ఇందిర ఎం స్వరూప రాణి ఎస్ అనూష కాంగ్రెస్ నాయకులు తెల్కల మోహన్ రెడ్డి ఈగ ఆంజనేయులు ముదిరాజ్ లింగంపల్లి రామకృష్ణ బూసం రఘునాథ్ రెడ్డి సల్ల ప్రభాకర్ రెడ్డి,వెంకటేష్ గుప్తా,అల్వాల్ భాస్కర్,అలుగుల అనిల్ జనగామ రామకృష్ణ,ఈగ రాజేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

## కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### - జిల్లా లేబర్ సెల్ గౌరవ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్



**చేవెళ్ల ఏప్రిల్ 8(ప్రజా జ్యోతి):** కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జిల్లా లేబర్ సెల్ గౌరవ అధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ అధికారులను కోరారు. శంషాబాద్ డివిజన్ లేబర్ డిపార్ట్మెంట్ ఏఎల్ఓ బి. వాల్యా నాయక్‌ను బుధవారం స్థానిక కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లేబర్ కార్డులు, కార్మికులకు అందాల్సిన బెనిఫిట్స్, ఇతర సమస్యలపై వివరించారు. ఈ అంశాలపై ఏఎల్ఓ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లేబర్ సెల్ చేవెళ్ల నియోజకవర్గ జనరల్ సెక్రటరీ బానురి శివశంకర్ గౌడ్ , ముక్కు రవి కుమార్ షాబాద్ లేబర్ సెల్ అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ పాస్‌పోర్ట్ కేసులో 15 లక్షలు లంచం డిమాండ్

### 2 లక్షలు తీసుకుంటు ఏసీబీ చిక్కిన సీఐ కనకయ్య, ఎస్సై సిద్ధేశ్వర్



**హైదరాబాద్ ఏప్రిల్ 8 ( ప్రజా జ్యోతి ) :** శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఏసీబీ ట్రాప్ ఇద్దరు పోలీస్ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా అరెస్ట్. సీఐ కనకయ్య, ఎస్సై సిద్ధేశ్వర్ పట్టుకున్న ఏసీబీ అధికారులు. నకిలీ పాస్‌పోర్ట్ కేసులో లంచం డిమాండ్. తొలుత 15 లక్షలు అడిగిన అధికారులు. 5 లక్షలకు బేరం కుదిరిన ఒప్పందం. 2 లక్షలు తీసుకుంటుండగా పట్టివేత. బాధితుడి ఫిర్యాదుతో ఏసీబీ ట్రాప్ డీఎస్పీ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ఆపరేషన్‌ఎయిర్‌పోర్ట్ ఔట్‌పోస్ట్ పీఎస్‌లో దాడులు. అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు. నిందితులు అదుపులోకి తీసుకున్న ఏసీబీఏసీబీ కోర్టులో హాజరు.

## ప్రతి ఒక్కరూ ఫిట్నెస్‌పై దృష్టి పెట్టాలి

### - చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
### - చేవెళ్లలో లారా ఫిట్నెస్ క్లబ్ ప్రారంభం



**చేవెళ్ల, ఏప్రిల్ 8(ప్రజా జ్యోతి):** ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై, ముఖ్యంగా ఫిట్నెస్‌పై దృష్టి పెట్టాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. మున్సిపాలిటీ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన లారా ఫిట్నెస్ క్లబ్‌ను మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డితో కలిసి బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆరోగ్యమే మహాభాగ్యం అని, ఆధునిక జీవనశైలిలో ఫిట్నెస్‌కు ప్రాధాన్యం పెరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఇలాంటి ఫిట్నెస్ సెంటర్లు అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొంటూ, వ్యాయామం, క్రమశిక్షణతో కూడిన జీవన విధానం అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శంకర్పల్లి మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ రాము గౌడ్, కౌన్సిలర్లు శైలజ ఆగి రెడ్డి, మంగలి కళ్యాణి యాదగిరి, కృష్ణ నాయక్, మధుసూదన్ రెడ్డి, అత్తెలి రవీందర్ రెడ్డి, ఎల్లన్న, చాన్ పాషా, రాములు, బుర్ల మహేష్, జాయ్ చరణ్, ఖదీర్, భాషిత్, యువత, ఫిట్నెస్ క్లబ్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల అభివృద్ధికి మరింత ప్రాధాన్యత

### - సర్పంచ్ కొర్ర అరవింద్ నాయక్
### -పోషకాహార లోప నివారణకే పోషణ పక్వాడ్
### - ఐసిడిఎస్ సూపర్వైజర్ తులసి



**యాచారం, ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి):** అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి కోసం ముందుంటామని సర్పంచ్ కొర్ర అరవింద్ నాయక్ చెప్పారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో బుధవారం మంతన్ గౌరెల్లిలో 3 అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించిన ఏఎల్ఎంఎస్సి, పోషణ పక్వాడ్ కార్యక్రమంలో సర్పంచ్ ఇతరులు పాల్గొన్నారు. అంగన్వాడి కేంద్రాలకు రిపేరింగ్లు, పెయింటింగ్ వేయించాలని సూపర్వైజర్ తులసి, అంగన్వాడీ టీచర్లు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకోసం సర్పంచ్ సానుకూలంగా స్పందించారు. అంగన్వాడీల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. అంగన్వాడీలలో రిపేరింగ్ లు, పెయింటింగ్, విద్యుత్ సదుపాయంతో పాటు, మెరుగైన నీటి సరఫరా కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. బలవర్ధకమైన పోషకాహార ప్రాముఖ్యతను సూపర్వైజర్ తులసి వివరించారు. చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని అధిగమించేలా పోషణ పక్వాడ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనంతరం శ్రీమంతాలు, అక్షరాభ్యాసాలు, అన్నప్రాసనలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాట శ్రీనివాస్, వార్డు సభ్యులు, అంగన్వాడీ సిబ్బంది, తల్లులు, గర్భిణీలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# పలు సమస్యలపై కమిషనర్ జి సృజన ఐఏఎస్ కి వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ లోని న్యాక్ బిల్డింగ్ సైబరాబాద్ నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా ఐఏఎస్ అధికారి జి. సృజన ని మర్యాదపూర్వకంగా కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు,చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై చర్చించి,లింక్ రోడ్ల ఏర్పాటు కై వినతిపత్రం సమర్పించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ... శేరిలింగంపల్లి నియోజకవర్గం లో తెలంగాణ రాష్ట్రం లోనే అత్యధిక ప్రజానీకం నివసిస్తున్న ప్రాంతం మరియు అత్యధిక ట్రాఫిక్ ప్రాంతం అని కాలనీ వాసులు ట్రాఫిక్ ఇబ్బందులకు గురవుతున్నారు అని, లింక్ రోడ్ల ను త్వరితగతిన పూర్తి చేస్తే ప్రజలకు మేలు జరుగునని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. కొత్త లింక్ రోడ్ల ఆవశ్యకత 1. హైటెక్స్ గౌసియ కేఫ్ నుండి కొత్తగూడా హర్ష టాయోట వరకు 100 ఫీట్ల రోడ్డు పనులు చేపట్టాలని 2. అపర్ణా హిల్ పార్క్ నుండి గంగారాం చెరువు వద్ద హనుమాన్ దేవాలయం వద్ద జాతీయ రహదారికి కలిపే లింక్ రోడ్డు పనులు. 3. ముంబాయి జాతీయ రహదారి(ఎన్ హెచ్ 65) బీహెచ్‌ఈఎల్ కల్వర్టు నాల నుండి శ్రీ దేవి థియేటర్ రోడ్డు కు కలిపే లింక్ రోడ్డు పనులను ప్రథమ ప్రాధాన్యత గా తీసుకోవాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన లింక్ రోడ్ల ను త్వరితగతిన పూర్తి చేసి ట్రాఫిక్ రద్దీని తగ్గించాలని, ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని కమిషనర్ దృష్టికి తీసుకువెళ్ళడం జరిగినది. ఈ లింక్ రోడ్లు పూర్తి చేయడం వలన ప్రజలకు ట్రాఫిక్ తగ్గి ,సమయం , వాహనాల ఇంధనం తగ్గునని,ప్రజలకు కొంత సాంత్వన చేకూరునని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన తో చర్చించడం జరిగింది , పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని, పనులలో వేగం పెంచాలని సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడలని,అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని,ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని,రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని, చెరువుల సుందరికరణ, పార్క్ ల అభివృద్ధి పనులలో ప్రత్యేక దృష్టి సారించాలని పిఏసి చైర్మన్ గాంధీ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగినది. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని, శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. దీని పై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన ఐఏఎస్ సానుకూలంగా స్పందించడం జరిగినది.

# మల్కాజ్‌గిరిలో సఖి సెంటర్ అవగాహన సమావేశం ఘనంగా నిర్వహణ

### - మహిళల భద్రత, సంక్షేమానికి సమగ్రసేవలపై ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దృష్టి

**అల్వాల్, ఏప్రిల్ 8( ప్రజా జ్యోతి)** అల్వాల్ మల్కాజ్గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి గారి అధ్యక్షతన మల్కాజ్‌గిరి క్యాంపు కార్యాలయంలో సఖి కేంద్రం (వన్ స్టాప్ సెంటర్) అవగాహన సమావేశం ఘనంగా నిర్వహించబడింది. మహిళల భద్రత, సంక్షేమం మరియు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రజలకు చేరవేయడం లక్ష్యంగా ఈ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి శ్రీమతి శారద గారు, శాఖ సిబ్బంది, మాజీ మహిళా కార్పొరేటర్లు, మహిళా సంఘాల నాయకురాళ్లు పాల్గొని సఖి కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలను వివరించారు. సమావేశంలో అధికారులు మాట్లాడుతూ, మహిళలు గర్భధారణ దశ నుండి జీవితాంతం ఎదుర్కొనే అనేక సమస్యలకు సమగ్ర పరిష్కారం అందించేందుకు సఖి కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. కుటుంబాల్లో ఏర్పడే భార్యాభర్తల గొడవలు, వరకట్న వేధింపులు, అత్త--కోడలు వివాదాలు వంటి సమస్యలను కౌన్సిలింగ్ ద్వారా పరిష్కరించేందుకు అల్వాల్‌లోని సఖి సెంటర్ 24 గంటల పాటు అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. అత్యవసర పరిస్థితుల్లో మహిళలు వన్ స్టాప్ సెంటర్ హెల్ప్‌లైన్ 181కు, చిన్నపిల్లల సమస్యల కోసం చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు కాల్ చేస్తే తక్షణ సహాయం అందుతుందని అధికారులు తెలిపారు. సఖి సెంటర్ ద్వారా అందించే ముఖ్య సేవలు: అత్యవసర స్పందన, వైద్య సహాయం మరియు రిఫరల్స్, పోలీస్ సహకారంతో కేసుల నమోదు (ఫ్×=లు), న్యాయ సలహాలు, సైకాలజికల్ కౌన్సిలింగ్, తాత్కాలిక వసతి సదుపాయం వంటి సమగ్ర సేవలు మహిళలకు అందుబాటులో ఉంటాయని వివరించారు.



## అనుమానాస్పదంగా వ్యక్తి మృతి.. కేసు నమోదు

**యాచారం, ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి):** పోలీస్ స్టేషన్ పరిధిలో అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందాడు. మృతుని సోదరి మోడీ మాధవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిఐ తెలిపిన వివరాల ప్రకారం కందుకూరు మండలంలోని కొలనుగూడ గ్రామానికి చెందిన ఆధర్ల రాజు (33) ట్రాక్టర్ డ్రైవర్ గా జీవనం కొనసాగిస్తున్నాడు. చింతుల్లలో రాజు అనుమానాస్పదంగా మృతి చెందారని తెలిపారు. ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు.

# రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు ఎంపికైన నేతలకు ఘన సన్మానం

### అల్వాల్ సర్కిల్‌లో ఉత్సాహంగా జరిగిన కార్యక్రమం -- నేతల సమక్షంలో సన్మానం, భోజనాల ఏర్పాటు



**అల్వాల్, ఏప్రిల్ 8 ( ప్రజా జ్యోతి )** అల్వాల్ మల్కాజ్గిరి నియోజకవర్గానికి చెందిన ఐదుగురు నాయకులు తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమితులైన సందర్భంగా, అల్వాల్ సర్కిల్ భారతీయ జనతా పార్టీ నాయకులు వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమితులైన చింతల మాణిక్య రెడ్డి, మాధవ్, శ్రీనివాస్ వర్మ తదితరులను పార్టీ నాయకులు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా అభినందించారు. వారి నియామకం పార్టీకి గర్వకారణమని, భవిష్యత్తులో కార్యవర్గ ల సంక్షేమానికి మరింత కృషి చేయాలని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, కార్యవర్గాల అభ్యున్నతికి బీజేపీ ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని తెలిపారు. రాష్ట్రంలో కార్యవర్గాల హక్కులు, సంక్షేమ పథకాలు మరింత బలోపేతం కావడానికి ఈ సభ్యుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం, మల్కాజ్‌గిరి బీజేపీ నాయకులు కార్యవర్గ సభ్యుల గౌరవార్థం భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ భోజన కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల మాణిక్యరెడ్డి, మాధవ్, శ్రీనివాస్ వర్మ, అలాగే బీజేపీ నాయకులు మల్లికార్జున్ గౌడ్, అజయ్ రెడ్డి, కార్తిక్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, మహీందర్ రెడ్డి, రామ్ మోహన్ గౌడ్, నరేందర్ రెడ్డి, లక్ష్మణ్, మొయ్యి సుజాత, రాజిరెడ్డి, పద్మిని, అజిత్, అనిల్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు. ఈ సత్కార కార్యక్రమం మల్కాజ్‌గిరి ప్రాంతంలో పార్టీ కార్యకర్తలలో నూతన ఉత?

# చీపునుంతలలో విద్యుత్ సమస్యలకు పరిష్కారం

### - ఎమ్మెల్యే చొరవతో గ్రామంలో 100కేవి విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు
### - ఆనందం వ్యక్తం చేసిన చీపునుంతల గ్రామస్థులు



తలకొండపల్లి ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి): రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని చీపునుంతల గ్రామంలో గత కొంత కాలంగా విద్యుత్ సమస్యతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం పట్ల గ్రామస్థులు ఇటీవల కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే విద్యుత్ ఏడి, ఏఈలతో మాట్లాడి చీపునుంతల గ్రామానికి 100కేవీ ట్రాన్స్ఫార్మర్ మంజూరి చేయాలని ఆదేశించారు. గ్రామంలో బుధవారం 100కేవీ ట్రాన్స్ఫార్మర్ ఎర్పాటు చేసి గ్రామానికి 24 గంటల విద్యుత్ సమస్యకు పరిష్కరం చూపించడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కొత్త ట్రాన్స్ఫార్మర్ అమర్చి విద్యుత్ బల్బులు వెలిగించారు. ఈ సందర్భంగా గ్రామస్థుల తరుపున గ్రామ సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు మలే రామచంద్రారెడ్డి, తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షలు గుజ్జుల మహేష్, లైన్ మాన్ వెంకటయ్య, వశ్య, నాయకులు వెంకరాజు రెడ్డి, మాజీ సర్పంచ్ బండి రఘుపతి, వార్డు సభ్యులు శారదా, అంజమ్మ, రాజు, మల్లేష్, శేఖర్, చెన్నకేశవులు ,రాములు, మల్లయ్య, సాయి ఎనాద్, పెంటయ ,జంగయ్య, శ్రీశైలం, చెన్నయ్య, బోళ్ల శివ, కృష్ణా తదితరులు పాల్గొన్నారు.

# నవజాత శిశువుకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆశీర్వాదం

### -అరుంధతి హాస్పిటల్‌లో పసికందుకు ప్రేమతో ఆశీస్సులు తెలిపిన ఎమ్మెల్యే



**అల్వాల్ , ఏప్రిల్ 8 ( ప్రజా జ్యోతి)** అరుంధతి హాస్పిటల్‌లో జన్మించిన నవజాత శిశువుకు ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి గారు తన ఆశీర్వాదాలు అందించారు. హాస్పిటల్ చైర్మన్‌గా ఉన్న ఆయన, శిశువు తల్లిదండ్రుల కోరిక మేరకు ప్రత్యేకంగా ఆసుపత్రిని సందర్శించి పసికందును ఆశీర్వదించడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు శిశువును ప్రేమతో ఆశీర్వదిస్తూ, చిన్నారి ఆరోగ్యంగా, సంతోషంగా ఎదగాలని ఆకాంక్షించారు. జీవితంలో అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తూ, కుటుంబానికి ఆనందాన్ని తీసుకురావాలని ఆశించారు. తల్లిదండ్రులతో మాట్లాడిన ఆయన, తల్లి మరియు శిశువు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని సంతోషం వ్యక్తం చేశారు. వైద్యుల సేవలను ప్రశంసిస్తూ, అరుంధతి హాస్పిటల్‌లో అందుతున్న సేవలు ప్రజలకు నమ్మకాన్ని కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. శిశువుల సంరక్షణలో తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని, వైద్యుల సూచనలు పాటించడం ద్వారా ఆరోగ్యవంతమైన భవిష్యత్తును నిర్మించుకోవచ్చని సూచించారు. చిన్నారి జీవితంలో ఆరోగ్యం, ఆనందం ఎల్లప్పుడూ నెలకొనాలని ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైద్య సిబ్బంది, నర్సులు మరియు శిశువు కుటుంబ సభ్యులు పాల్గొని ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన ఆశీస్సులు తమకు గొప్ప ఆనందాన్ని ఇచ్చాయని వారు పేర్కొన్నారు.

# ఆన్‌లైన్ ట్యూషన్ ఉద్యోగం పేరిట యువకుడికి లక్షకు పైగా మోసం

### - స్మార్ట్ బోర్డ్, ప్రొజెక్టర్ పేరుతో డబ్బులు దోచుకున్న సైబర్ నేరగాళ్లు -- హెల్ప్‌లైన్ 1930కి ఫిర్యాదు

**అల్వాల్, ఏప్రిల్ 8 ( ప్రజా జ్యోతి )** సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త పద్ధతులతో అమాయక ప్రజలను మోసం చేస్తుండగా, తాజాగా ఆన్‌లైన్ ట్యూషన్ ఉద్యోగం పేరుతో ఒక యువకుడిని లక్ష రూపాయలకు పైగా మోసం చేసిన ఘటన అల్వాల్ ప్రాంతంలో వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, భూపతిరావు నగర్, అల్వాల్‌కు చెందిన శ్రీ హిమాంశు వినోద్ బిహాని (24), స్వయం ఉపాధి దారుడు, ఏప్రిల్ 8, 2026న మధ్యాహ్నం 3 గంటల సమయంలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ప్రకారం, ఏప్రిల్ 6న ఉదయం 11:48 గంటల నుంచి మధ్యాహ్నం 2:50 గంటల మధ్య 7428461371 అనే మొబైల్ నంబర్ నుండి కాల్ వచ్చిందని తెలిపారు. కాల్ చేసిన వ్యక్తి తనను ఆన్‌లైన్ ట్యూషన్ ఉద్యోగానికి ఎంపిక చేశామని చెప్పి, కన్‌ఫర్మేషన్ ఫీజు చెల్లించాలని కోరాడు. అలాగే, ఉద్యోగం కోసం అవసరమైన స్మార్ట్ బోర్డ్, ప్రొజెక్టర్, ల్యాప్‌టాప్ వంటి పరికరాలను పంపిస్తామని, చెల్లించిన డబ్బును తిరిగి రిఫండ్ చేస్తామని నమ్మబలికాడు. దీనిని నమ్మిన బాధితుడు, మొత్తం రూ. 1,07,324/-ను 7 విడతలుగా యూపీఐ (ఉ= కోడ్) ద్వారా చెల్లించాడు. డబ్బు చెల్లించిన తర్వాత అది మోసమని గ్రహించిన బాధితుడు వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు ఫిర్యాదు చేశాడు. దీనికి సంబంధించి 33704260014762 అనే అంగీకార నంబర్ పొందాడు. బాధితుడు తనకు జరిగిన మోసంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరడంతో, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సైబర్ క్రైమ్ పై అవగాహన అవసరం: పోలీసులు ప్రజలకు హెచ్చరిక జారీ చేస్తూ, ఆన్‌లైన్ ఉద్యోగాల పేరుతో ముందుగా డబ్బులు అడిగే వారిని నమ్మవద్దని సూచించారు. అపరిచిత నంబర్ల నుండి వచ్చే కాల్స్, మెసేజీలపై జా

# ఇందిరానగర్ అంగన్‌వాడీకి కేంద్రానికి వాటర్ ప్యూరిఫైయర్

### -అందజేసిన మిరియాల ప్రీతమ్
### -చిన్నారులకు చల్లని తాగునీరు, వృద్ధులకు బెంచిల సౌకర్యం



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి):** శేరిలగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ డివిజన్‌లోని ఇందిరానగర్ బస్తీలో ఉన్న అంగన్‌వాడీ పాఠశాలకు మిరియాల ప్రీతమ్ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయురాలు బాలమణి విజ్ఞప్తి మేరకు, పెరుగుతున్న ఎండల దృష్ట్యా చిన్నారులకు స్వచ్ఛమైన చల్లని తాగునీరు అందుబాటులో ఉండేందుకు వాటర్ ప్యూరిఫైయర్‌తో కూడిన ఫ్రిజ్‌ను అందజేశారు. అలాగే, స్థానిక వృద్ధుల అభ్యర్థన మేరకు కూర్చునేందుకు సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్‌గా మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ. .శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంజాద్, వంశీ, మాణిక్యం, టీచర్ బాలామణి, బస్తీ ప్రజలు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో పలమోని చంద్రశేఖర్ చంద్రశేఖర్ మృతి

### నివాళి అర్పించిన మాజీ ఉప సర్పంచ్ జోసెఫ్



**యాచారం, ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి):** అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన మృతుని కుటుంబీకులకు సాయం అందించారు. కురుమిద్దలో పలమోని చంద్రశేఖర్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఉంటూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఉప సర్పంచ్ గోపలి జోసెఫ్ మృతదేహానికి పూలమాలలతో నివాళి అర్పించారు. కుటుంబాన్ని ఓదార్చి ధైర్యపరిచారు. అనంతరం కుటుంబానికి ఆదరణగా ఉండేలా రూ. 5 వేల ఆర్థిక సాయం కుటుంబీకులకు అందజేశారు. కార్యక్రమంలో నీలం శ్రీరాములు, పోలోజు కుమారచారి, దండే నర్సింహా, గోరటి శ్రీనివాస్ తదితరులున్నారు.

# వర్షిత్ కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



**ఉప్పల్ ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి** 10వ డివిజన్ పీర్జాదిగూడ మాభవాని కాలనీ కి చెందిన పుల్కం వర్షిత్ కుటుంబానికి ప్రభుత్వం నుండి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును నేడు తుంగతుర్తి రవి వారి ఆఫీస్ లో పంపిణీ చేశారు. డీసీసీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ ప్రత్యేక చొరవతో ఈ చెక్కు మంజూరైందని. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు నాయకులకు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

## సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు ఎంతో మేలు

**- మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్ల వెంకటరెడ్డి**



**తలకొండపల్లి ఏప్రిల్08 (ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉండి,ప్రతి పేదవాడికి వైద్యం అందించడానికి సీఎంఆర్ఎఫ్ ఎంతో తోడ్పాటు అందిస్తుందని మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్ల వెంకట్ రెడ్డి అన్నారు. తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామానికి చెందిన తిరుమణి శ్రీనివాస్ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ప్రవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది వాటి బిల్స్‌తో గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా ఎమ్మెల్యేకు వివరించారు. ఎమ్మెల్యే సహకారంతో మంజూరు అయినా రూ. 60వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును మాజీ ఎంపిటిసి జి. శ్రీనివాసమూర్తి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్ల వెంకట్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారునికి బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ లు బి నర్సింలు,అజీజ్,నాయకులు వద్దె రాజు,ఎల్ మల్లేష్,పులిజాల విష్ణు,కటికెల చెన్నయ్య,ఆఫ్తాబ్ తదితరులున్నారు.

## న్యాయ పోరాటంలో ధర్మానిదే గెలుపు



**తలకొండపల్లి ఏప్రిల్08 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో గత 8సంవత్సరాల క్రితం క్రిస్టియన్ మత మార్పిడిని అడ్డుకున్నందుకు తలకొండపల్లి ఠాణాలో గతంలో ఏడుగురిపై క్రిస్టియన్ కులస్తులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి రంగారెడ్డి జిల్లా న్యాయ వ్యవస్థ పరిగణలో ఉండిపోయింది. ఎట్టకేలకు 8ఏండ్ల సుదీర్ఘ న్యాయ పోరాటంలో రంగారెడ్డి జిల్లా న్యాయ స్థానం బుధవారం అక్రమ క్రిస్టియన్ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు కొట్టివేస్తూ చారితాత్మకమైన తీర్పు ఇచ్చింది. తలకొండపల్లి మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని వెల్జాల్ గ్రామంలో 2018 సంవత్సరంలో క్రిస్టియన్,ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులో తిరుమణి రాఘవేందర్ గౌడ్(1),రాచమల్ల భాస్కర్(02),విజయ్ కుమార్ యాదవ్ (03),ఆయిల్ శ్రీశైలం గౌడ్(04),రాఘవేందర్ యాదవ్ (05),ఆయిల్ నిరంజన్ గౌడ్(06),శేఖర్ రెడ్డి(07)ల పైన నమోదైన కేసుపై 8 సంవత్సరాలుగా విచారణ జరిపించిన రంగారెడ్డి జిల్లా న్యాయస్థానం సరైన సాక్షాదారాలు లేని కారణంగా అన్యాయంగా కేసు పెట్టడాన్ని గ్రహించిన న్యాయస్థానం ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు కొట్టి వేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ యువకులు మాట్లాడుతూ ధర్మో రక్షతి రక్షితః అధర్మంపై ధర్మం గెలిచింది. అక్రమ క్రిస్టియన్ ఎస్సీ అట్రాక్సిటీ కేసుపై 8సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో విజయం సాధించడం సంతోషంగా ఉందన్నారు. గ్రామంలో మతమార్పిడులకు తావు లేకుండా భవిష్యత్తులో మతమార్పిడిలు చేసే వారి పైన చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నమని తెలిపారు. అనంతరం ఈ కేసు విషయంలో ధర్మం కోసం కేసు వాదించి గెలిపించిన అడ్వకేట్ విజయేందర్‌ని సన్మానించి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## జంగారెడ్డి పల్లి అంగన్వాడీలో సాముహిక శ్రీమంతాలు

**- ముఖ్య అతిథులుగా హాజరైన సర్పంచ్ పసుల మల్లేష్**



**తలకొండపల్లి ఏప్రిల్08 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని జంగారెడ్డి పల్లి గ్రామ అంగన్వాడీలో గ్రామ సర్పంచ్ పసుల మల్లేష్ అధ్వర్యంలో గర్భిణి మహిళలకు అంగన్వాడీ ఉపాధ్యాయులు గిరిజతో కలిసి సాముహిక శ్రీమంతాలు బుధవారం నిర్వహించారు. గర్భిణి మహిళలకు చీరలు,గాజులు,పండ్లు,స్వీట్లు పెట్టి సాంప్రదాయ పద్ధతిలో వారిని గౌరవించుకోవడం జరిగింది. అంగన్వాడీ కేంద్రానికి సర్పంచ్ బారువాను అందించి తమ ఉదారతను చాటుకున్నారు. పాఠశాల అభివృద్ధికి తమదైన శైలిలో కృషి చేస్తానని ఎల్లప్పుడూ ఎప్పుడూ అవసరం ఉన్న నేను అండగా ఉంటానని సర్పంచ్ హామీ ఇచ్చారు. అనంతరం చిన్నారులతో కలిసి సర్పంచ్ మద్యాహ్న భోజనం చేసారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అనిత,ఉప సర్పంచ్ మంజుల,వార్డు సభ్యులు శ్రీశైలం గౌడ్,శేఖర్ గౌడ్,మనోహర్,యాదయ్య గ్రామ మహిళలు తదితరులున్నారు.

## తల్లి దీవెన పథకం కింద 3 వ చెక్కు అందజేసిన 19 వ వార్డ్ కౌన్సిలర్ జగపతి

**- ఆడపిల్లల పెళ్లిళ్లకు అన్నగా అండగా ఉంటానన్న హామీ నిలబెట్టుకున్న నాయకుడు**

**- శివాని వివాహానికి 41 వేల ఆర్థిక సహాయం అందజేత**

**మొయినాబాద్ :ఏప్రిల్ 08( ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ అప్పోజిగూడ చిలుకూరు 19వ వార్డు కౌన్సిలర్ కల్లెంల జగపతి ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ మరోసారి తన మాట నిలబెట్టుకున్నారు. ప్రతి ఆడపిల్ల పెళ్లికి "తల్లి దీవెన పథకం కింద 41,000 అందజేస్తానని ప్రకటించిన ఆయన, ఆ హామీ ప్రకారం ఈరోజు మూడవ చెక్కును అందజేశారు. చిలుకూరు గ్రామానికి చెందిన కీర్తిశేషులు దర్గా రాజేందర్ గారు -- దర్గా అమృత గార్ల కుమార్తె శివాని గారి వివాహ సందర్భంగా 41,000/రూపాయల చెక్కును కౌన్సిలర్ కల్లెంల జగపతి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద మరియు అర్హులైన ప్రతి ఆడపిల్ల పెళ్లికి అన్నగా అండగా ఉంటానని, తమ కుటుంబానికి తోడుగా నిలుస్తానని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం తన బాధ్యతగా భావిస్తున్నానని



ఆయన పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా ఇప్పటివరకు పలువురు లబ్ధిదారులు ప్రయోజనం పొందారని, భవిష్యత్తులో కూడా ఈ సేవలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, స్థానిక నాయకులు పాల్గొని కౌన్సిలర్ జగపతి సేవా కార్యక్రమాలను అభినందించారు. గ్రామ ప్రజలు ఆయన చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు ప్రశంసలు తెలియజేశారు.

## నియోజకవర్గంలో డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీ



**బోయిన్‌పల్లి, ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని మారేడ్‌పల్లి, సిల్వర్ కాంపౌండ్ ప్రాంతాల్లో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ బుధవారం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి మరియు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి బాలంరాయిలోని క్లాసిక్ గార్డెన్స్‌లో జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే శ్రీగణేష్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ తమ సొంత స్థలాలను ప్రభుత్వానికి డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం కోసం ఇచ్చి ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న పేద ప్రజలకు తమ చేతుల మీదుగా ఇళ్లను అందజేయడం ఆనందంగా ఉందన్నారు. ఇంటి పట్టాలు అందుకున్న సమయంలో లబ్ధిదారుల కళ్లల్లో కనిపించిన ఆనందం ప్రభుత్వానికి మరింత సేవ చేయాలనే స్ఫూర్తిని కలిగిస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ కంటోన్మెంట్ ప్రాంతంలో ఇళ్ల నిర్మాణానికి స్థలాల కొరత ఉందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కంటోన్మెంట్ బోర్డు మరియు కేంద్ర ప్రభుత్వంతో చర్చించి స్థలాలను తీసుకుని మరిన్ని ఇళ్లు నిర్మించాలని కోరారు. దీనిపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ తానే స్వయంగా కంటోన్మెంట్ బోర్డుకు వచ్చి అధికారులతో మాట్లాడతానని, పార్టీలకతీతంగా అందరం కలిసి కేంద్ర ప్రభుత్వంతో కూడా చర్చించి కంటోన్మెంట్ ప్రాంతంలో స్థలాలను తీసుకుని ఇళ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టిలో కూడా ఈ స్థలాల విషయం ఉందని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సాయిరాం, హౌసింగ్ పీడీ అశోక్ చక్రవర్తి, తహసీల్దార్లు మొహమ్మద్ అసదుల్లా ఖాన్, పాండు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ టి జి ఎస్ ఉద్యోగుల కు యు బి ఐ బ్యాంక్ ఇన్సూరెన్స్ ప్రకటన

**- టీజీఎస్ ఆర్టీసీ ఉద్యోగుల సహజ మరణానికీ యూబీఐ రూ. 10 లక్షల బీమా**

**ఉప్పల్ ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి** తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యు బి ఐ ) తీపి కబురు అందించింది. తమ బ్యాంకులో శాలరీ అకౌంట్ కలిగిన ఆర్టీసీ సిబ్బందికి సామాజిక భద్రతను మరింత పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు కేవలం ప్రమాదవశాత్తూ జరిగే మరణాలకు మాత్రమే వర్తిస్తున్న బీమా సౌకర్యాన్ని, ఇప్పుడు సహజ మరణాలకు (నేచరల్ డెత్ ) కూడా వర్తింపజేస్తున్నట్లు ప్రకటించింది. ముఖ్య విశేషాలు రూ. 10 లక్షల ఆర్థిక భరోసా: యూనియన్ బ్యాంక్‌లో శాలరీ అకౌంట్ కలిగి ఉన్న ఉద్యోగి సహజంగా మరణించినా, వారి కుటుంబానికి రూ. 10 లక్షల ఉచిత బీమా సొమ్ము అందుతుంది. ఏప్రిల్ 1 నుండి అమలు ఈ నూతన నిబంధన 2026, ఏప్రిల్ 1వ తేదీ నుండి అమల్లోకి వచ్చింది. ఉచిత బీమా: ఈ సౌకర్యం కోసం ఉద్యోగులు రూపాయి కూడా ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు. ఇది పూర్తిగా బ్యాంకే భరిస్తుంది. అదనపు ప్రయోజనాలు గతంలో ఉన్న రూ. 1 కోటి ప్రమాద బీమా సౌకర్యం యథాతథంగా కొనసాగుతూనే, ఈ సహజ మరణ బీమా అదనంగా చేరింది. సంస్థ వీసీ & ఎండీ వై. నాగిరెడ్డి చేసిన ప్రత్యేక సూచనల



మేరకు యూనియన్ బ్యాంక్ ఈ నిర్ణయం తీసుకుంది. తద్వారా సంస్థలో పనిచేస్తున్న దాదాపు 38వేల పైగా ఉద్యోగుల కుటుంబాలకు గొప్ప ఆర్థిక భరోసా లభించనుంది.

## దశలవారీగా గ్రామాభివృద్ధికి మరింత కృషి

**- సర్పంచ్ నక్క అలివేలు వెంకటేష్ యాదవ్**

**యాచారం, ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి):** దశలవారీగా సమస్యలు పరిష్కరించి గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని అయ్యావారిగూడ సర్పంచ్ నక్క అలివేలు వెంకటేష్ యాదవ్ చెప్పారు. బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సాధారణ సమావేశం నిర్వహించారు. సమావేశ అనంతరం వివేకానంద యూత్ బిల్డింగ్, పాఠశాల ప్రహరీ పునర్నిర్మాణ పనుల్ని సర్పంచ్ ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడారు. ప్రధానంగా వేసవిలో మంచినీటి సమస్య తలెత్తకుండా దృష్టి సారిస్తున్నామని చెప్పారు. పారిశుద్ధ్య సమస్యలపై దృష్టి వహిస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రజా సమస్యల్ని ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఉప సర్పంచ్ కిషన్ నాయక్, వార్డు సభ్యులు గ్రామపంచాయతీ సెక్రటరీ సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మరక్షణకు అస్త్రం.. క్రమశిక్షణకు మార్గం మార్షల్ ఆర్ట్స్

**- మాస్టర్ మురళీధర్ ముదిరాజ్**

**కరాటేలో గోనెల గౌరీ శంకర్ ప్రతిభ, బ్రౌన్ బెల్ట్ సాధన**




**అమీర్‌పేట,ఏప్రిల్ 8(ప్రజాజ్యోతి) :** ఆత్మరక్షణకు అస్త్రం క్రమశిక్షణకు మార్గంగా మార్షల్ ఆర్ట్స్ నిలుస్తుందని శోటో ఖాన్ అకాడమీ మాస్టర్ మురళీధర్ ముదిరాజ్ అన్నారు. బుధవారం అమీర్‌పేటలోని గురుగోవింద్ సింగ్ స్టేడియం వేదికగా జరిగిన కరాటే శిక్షణ , గ్రేడింగ్ పోటీల్లో గోనెల గౌరీ శంకర్ విశేష ప్రతిభ కనబరిచి 'బ్రౌన్ బెల్ట్' కైవసం చేసుకున్నారు. జపాన్ షాటోకాన్ కరాటే డో కన్నింజుకు ఆర్గనైజేషన్ ఇండియా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మురళీధర్ ముదిరాజ్,బాబు రాజ్ లు మాట్లాడుతూ.. క్రమశిక్షణ, పట్టుదలతో కరాటే నేర్చుకోవడం వల్ల ఆత్మరక్షణతో పాటు శారీరక దృఢత్వం లభిస్తుందని తెలిపారు. మార్షల్ ఆర్ట్స్ అంటే కేవలం పంచ్‌లు, కిక్కులు మాత్రమే కాదు. ఇందులో అంతర్లీనంగా ఉండే యోగా, ధ్యానం మనిషికి ఏకాగ్రతను పెంచుతాయని అన్నారు. క్రమశిక్షణతో కూడిన శిక్షణ వల్ల శరీరంలోని ప్రతి కండరం బలోపేతం అవుతుందని తెలిపారు. రక్తప్రసరణ మెరుగుపడి, స్థూలకాయం వంటి సమస్యలు దరిచేరవు. ఒత్తిడితో కూడిన ప్రస్తుత కాలంలో మనసును ప్రశాంతంగా ఉంచుకోవడానికి యుద్ధ విద్యలు ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. పిల్లల్లో క్రమశిక్షణ, పెద్దల పట్ల గౌరవం పెంపొందించడంలో మార్షల్ ఆర్ట్స్ కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఓటమిని తట్టుకునే శక్తిని, మళ్ళీ ప్రయత్నించే పట్టుదలను ఇవి నేర్పుతాయి. పాఠశాల స్థాయి నుంచే యుద్ధ విద్యలను పాఠ్యప్రణాళికలో చేర్చడం వల్ల భావి భారత పౌరులు ఆరోగ్యవంతంగా, ధైర్యవంతులుగా తయారవుతారని అన్నారు. గోనెల గౌరీ శంకర్ ప్రదర్శించిన నైపుణ్యాన్ని అభినందిస్తూ ఆయనకు బ్రౌన్ బెల్ట్, సర్టిఫికేట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో కరాటే అసోసియేషన్ ప్రతినిధులు, శిక్షకులు , క్రీడాకారులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లోని జలవిహార్ వద్ద భారీ పేలుడు

**- విధులు నిర్వహిస్తున్న ముగ్గురు సిబ్బందికి తీవ్రగాయాలు**




**హైదరాబాద్ ఏప్రిల్ 8 ( ప్రజా జ్యోతి ) :** హైదరాబాద్‌లోని జలవిహార్‌లో బుధవారం ఘోర ప్రమాదం జరిగింది. అక్కడ నీటి సరఫరా కోసం ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌లో ఒక్కసారిగా పేలుడు సంభవించడంతో ఆ ప్రాంతమంతా ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఈ ప్రమాద ధాటికి ప్లాంట్‌లోని పరికరాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఈ ఘటన జరిగిన సమయంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న ముగ్గురు సిబ్బంది తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో అప్పుల నాయుడు, అంజిల పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మరో బాధితుడు లక్ష్మణ్‌ను సోమాజిగూడలోని జాయ్ ఆసుపత్రిలో చేర్పించారు. ఆర్వో ఫిల్టర్ లేదా కంప్రెసర్‌లో గాలి ఒత్తిడి విపరీతంగా పెరగడం వల్లే ఈ పేలుడు సంభవించి ఉంటుందని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. సమాచారం అందుకున్న వెంటనే ఖైరతాబాద్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఈ ప్రమాదంతో జలవిహార్ పరిసరాల్లో కాసేపు భయాందోళనలు నెలకొన్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రైతులకు లాభసాటి పంటలపై అవగాహన కల్పించాలి

**- కలెక్టర్ దీపక్ తివారీ**



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 08(ప్రజా జ్యోతి):** రైతులు లాభసాటి పంటలను సాగు చేసుకునేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అధికారులను ఆదేశించారు. బుధవారం కోటపల్లి మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. ఉద్యానవన పంటల సాగుకు రైతులను ప్రోత్సహించడంతో పాటు, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను పూర్తిగా వినియోగించుకునేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. క్షేత్రస్థాయిలో ఆరబెట్టిన పసుపు, ఫామాయిల్ పంటలను ఆయన పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని, ముఖ్యంగా ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న భవనాల పనులు వేగవంతం చేయాలని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని చెప్పారు. పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను సందర్శించి బోధనపై ఉపాధ్యాయులతో మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, ల్యాబ్, ఇన్‌వార్డ్ గదులు, గర్భిణీ రిజిస్టర్‌ను పరిశీలించారు. ఆసుపత్రి ప్రహరీ గోడ నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించి పనులను త్వరగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. అనంతరం అన్నసాగర్ ప్రీ ప్రైమరీ స్కూల్‌ను సందర్శించి యూనిఫామ్, స్టేషనరీ పంపిణీపై వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఇఓ రేణుకాదేవి, ఉద్యానవన శాఖ అధికారి సత్తార్, తహసిల్దార్ శ్రీనివాస్, హౌసింగ్ డిఈ సాజిద్, ఏఈ సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందోల్ గ్రామంలో ని లింగమయ్య కుంటలో ఈతకు వెళ్లి శవమై తేలిన వెంకటయ్య

**కోటపల్లి,ఏప్రిల్ 8(ప్రజా జ్యోతి):** కోటపల్లి మండల పరిధిలోని ఇందోల్ గ్రామానికి చెందినటువంటి తలారి వెంకటయ్య తండ్రి రామయ్య వయసు 50 సంవత్సరాలు వృత్తి వ్యవసాయం కులం ఎస్సీ మాల అనే వ్యక్తి రోజు తమ గ్రామ శివారులో గల లింగమయ్యకుంటకు వెళ్లి స్నానం చేస్తాడు అలాగే తేదీ 7 ఏప్రిల్ 2026 నాడు ఉదయం సుమారు 11 గంటల సమయంలో ఎప్పటిలాగే స్నానం చేయడానికి లింగమయ్య చెరువుకు వెళ్లి స్నానం చేస్తుండగా అదుపుతప్పి చెరువులో మునిగిపోగా వెంకటయ్య కుమారుడు రమేష్ ఫిర్యాదు మేరకు 7 ఏప్రిల్ 2026 నాడు మ్యాన్ మిస్సింగ్ కేసు నమోదు చేయడం జరిగింది. అట్టి తలారి వెంకటయ్య ఈరోజు తేదీ 8 ఏప్రిల్ 2026 నాడు ఉదయం సుమారు 9 గంటల సమయంలో మృతుడు శవం లింగమయ్యకుంటలో పైకి తేలగా అట్టి మృతుడి శవాన్ని తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి శవ పంచనామా నిర్వహించి మృతుడి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగిందనీ ఎస్సై శైలజ తెలిపారు.





# పేదింటి ఆడపిల్ల వివాహానికి ఆర్థిక సహాయం అందజేత

**- లింగారావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి**



**తలకొండపల్లి ఏప్రిల్08 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని లింగరావుపల్లి గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి తమదైన శైలిలో గ్రామంలో ఉచిత సేవలు అందిస్తూ తమ ఉదారతను చాటుకుంటున్నారు. లింగారావుపల్లి గ్రామానికి చెందిన బోయిని శారదాబాలరాజ్ దంపతులకు ఇద్దరు కూతుళ్లు,ఒక కుమారుడు ఉన్నారు. కూలి పనులు చేసుకుని తల్లిదండ్రులు పిల్లలను చదివించుకుంటున్నారు. పెద్ద కూతురు సింధు వివాహానికి గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి బుధవారం తమవంతుగా నూతన పెళ్లి కూతురుకీ రూ. 10,000 పది వేలరూపాయలు అలాగే (చీర గాజులు పసుపు కుంకుమ) ఆర్థిక సహాయం గ్రామ నాయకులు రబ్బానీ ద్వారా పెళ్లి కూతురు తండ్రి బోయిని బాలరాజ్ అందిచడం జరిగింది. ఇలాంటి సహాయసహకారాలు అందించి సర్పంచ్ మండల ప్రజలకు స్ఫూర్తిగా నిలిచారు.

# కుల్కచర్ల మండల కేంద్రంలో దారుణం

**అభరణాల కోసం ఆశపడి వృద్ధురాలని హత్య చేసిన దుండగులు**






**కుల్కచర్ల మండలం ఏప్రిల్ 8 ( ప్రజా జ్యోతి)** కుల్కచర్ల మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ పరిధిలో తేది: 08.04.2026 పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెం. 54/2026 కింద మహిళ గల్లంతు అయినా కేసుగా నమోదు కుల్కచర్ల మండల ఎస్ఐ రమేష్ కుమార్ ఘటనను పోలీసులు వేగవంతమైన దర్యాప్తుతో హత్య మరియు దొంగతనం కేసుగా ఛేదించారు. 05.04.2026 నాడు ఉదయం గండీడ్ మండలం, పగిడ్యాల్ గ్రామానికి చెందిన బాపనిపల్లి లక్ష్మి (మృతురాలి కూతురు) ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయబడింది. దర్యాప్తులో భాగంగా పోలీసులు వివిధ కోణాల్లో విచారణ జరిపినపుడు, బండవేల్కిచెర్ల గ్రామానికి చెందిన చిపిరి మంజుల (35 సంవత్సరాలు), ఆమె భర్త భీరయ్య మరియు వారి బంధువు కోడిగంటి అరుణ్ కుమార్ బీరప్ప కలిసి ముందస్తు పథకం ప్రకారం కొత్తబావి వెంకటమ్మను మద్యం తాగించి, తిర్మలాపూర్ పరిధిలో గల అడవి ప్రాంతానికి తీసుకెళ్లి చున్నితో గొంతు నులిమి హత్య చేసి, ఆమె వద్ద ఉన్న బంగారు మరియు వెండి ఆభరణాలు, సెల్ ఫోన్లు దొంగిలించినట్లు బయటపడింది. నేరాన్ని బయటకు రాకుండా నిందితులు శవాన్ని అడవి ప్రాంతంలో రాళ్ల మధ్య వేసి పెట్రోల్ పోసి కాల్చివేసినట్లు వెల్లడైంది. అనంతరం దొంగిలించిన ఆభరణాలు మరియు సెల్ ఫోన్లను కామునిపల్లి గ్రామంలో దాచినట్లు తెలిసింది. 08.04.2026 నాడు నిందితురాలు చిపిరి మంజులను విచారించగా తన నేరాన్ని ఒప్పుకొంది. ఆమె ఇచ్చిన సమాచారం ఆధారంగా మిగతా నిందితులను కూడా అదుపులోకి తీసుకొని, ముగ్గురు కలిసి ఈ నేరాన్ని చేసినట్లుగా ఎస్ఐ రమేష్ కుమార్ తెలిపారు నేరాలు చేసిన వారందరిని న్యాయస్థానం ముందు హాజరు పరచబడును అని ఈ కేసులో మృతదేహం పూర్తిగా కుళ్ళిపోయిన స్థితిలో లభించగా, ఫిర్యాదుదారు కొంత చీర ముక్కద్వారా తన తల్లి అని గుర్తింపు తెలిపినది తెలిపారుఈ కేసును వేగంగా ఛేదించిన కుల్కచర్ల పోలీస్ సిబ్బందిని పరిగి డిఎస్పి శ్రీనివాసులు అభినందించారు. పరిగి సర్కిల్ సీఐ శ్రీ ఎస్. శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ శ్రీ రమేష్ కుమార్, రైటర్ శంకరయ్య, సీసీటీఎన్ఎస్ రైటర్ రాఘవేందర్, పీసీలు భూపాల్ రెడ్డి, శివ, గోపాల్ మరియు మొగులయ్య హెచ్‌జీ ల సేవలను ప్రశంసించారు.

# కారు ఢీకొని ఇద్దరు యువకుల దుర్మరణం కేసు నమోదు





**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** మంగళవారం నాడు రాత్రి సుమారు 11.30 గంటల సమయంలో కంచెర్ల శివ తండ్రి. వెంకటేశ్వర్లు, వయస్సు : 20 సం.లు, నివాస స్థలము అల్వాలా గ్రామం, హాలియా మండలం, నల్గొండ మరియు నకిరేకంటి సందీప్ కుమార్, తండ్రి. శ్రీ రాములు, వయస్సు : 20 సం.లు, హోసింగ్ బోర్డు కాలనీ, మిర్యాలగూడ ఇద్దరు వారి ఎలక్ట్రిక్ స్కూటీ పైన ఓంకార్ నగర్ లో గల ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ముందు డివైడర్ దగ్గర ఆగి ఉండగా, అదే సమయంలో సాగర్ రింగ్ రోడ్డు ఫ్లైఓవర్ నుంచి ఒక హోండా సిటీ కారు టీా-08-జే ఎల్-2496 ని నడుపుతున్న వ్యక్తి, మద్యం మత్తులో తన కారుని అతి వేగంగా, అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నడుపుకుంటూ వచ్చి వీరి బైక్ ని ఢీ కొట్టాడు. దాంతో, వీళ్ళ తలకి, కాళ్ళు, చేతులకి తీవ్రమైన రక్త గాయాలు అయి, అక్కడిక్కడే చనిపోయారు. అదేవిదంగా పెట్రోల్ బంక్ నుండి రోడ్డు అవతలి వైపుకు రోడ్డు క్రాస్ చేస్తున్న సభావత్ శ్రీధర్, సన్నాఫ్ లష్కర్, వయస్సు : 23 సం.లు. నివాస స్థలము. లోయపల్లి గ్రామం, మంచాల మండలం ని యాక్సిడెంట్ చేసి అతనిని గాయపర్చినాడు. ఇట్టి వ్యక్తిని వెంటనే అగస్త్య హాస్పిటల్, ఓంకార్ నగర్ నందు అడ్మిట్ చేయగా అతను ప్రస్తుతం హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నాడు. ఇట్టి సంఘటన పైన పోలీస్ వారు కేసు నమోదు చేసి, నిందితుడు కనకాల రామ్ కుమార్ రెడ్డి, టీచర్స్ కాలనీ, బి ఎన్ రెడ్డి నగర్ ని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. అనంతరం, రెండు మృత దేహాలని పోస్ట్ మార్టం నిమిత్తం పోలీస్ వారు ఉస్మానియా జనరల్ హాస్పిటల్, హైదరాబాద్ కి తరలించినారు. ప్రస్తుతం కేసు దర్యాప్తు చేస్తున్నారు

## ఇబ్రహీంపట్నంలో విజిలెన్స్ అధికారుల దాడులు

### అందుబాటులో లేని మండల ఉన్నతాధికారులు

### కీలక ఫైలు కంప్యూటర్ డేటా స్వాధీనం

### రాష్ట్ర విజిలెన్స్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు



**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 08 ప్రజా జ్యోతి:** ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. బుధవారం రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ డీజీ శిఖాగోయెల్ ఆదేశాల మేరకు అధికారులు కార్యాలయంపై మెరుపు దాడులు నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎంపీడీఓ కార్యాలయానికి చేరుకున్న రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ బృందం ఆకస్మిక తనిఖీలు చేపట్టి, కంప్యూటర్లలోని డేటా, కీలక ఫైళ్లను స్వాధీనం చేసుకున్నారు. పథకాల అమలు, నిధుల వినియోగానికి సంబంధించిన రికార్డులను నిశితంగా పరిశీలించారు. బయోమెట్రిక్ యంత్రాల ద్వారా సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. ఉన్నతాధికారులు అందుబాటులో లేకపోవడంతో కిందిస్థాయి సిబ్బందిని అధికారులు విచారించడం జరిగింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తా

**-రూ 7 లక్షల తో నిర్మించిన ప్రహరీ**

**-కంద నెల్లి కవిత్వాలు అనే పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే**




**పెద్దేముల్ ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం కందనెల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడను ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక ఉపాధ్యాయులతో కలిసి కందనెల్లి కవితలు, తాటికొండ మణిపూసలు, గాయత్రి మణిపూసలు పుస్తకాలను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు మంచి విద్యను అందించడంతోపాటు అనేక విధాలుగా తోడుపాటున అందించే విధంగా పళ్ళు రకాల పుస్తకాలు రచించి ఆదర్శంగా నిలిచిన ఉపాధ్యాయుడు వడిచర్ల సత్యం,బింగి గాయత్రి, తాటికొండ అర్చన ల ను ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాల వలనే విద్యార్థులను కూడా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని చెప్పారు. ముఖ్యమంత్రి ఆశయం లక్ష్యం కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అత్యంత మెరుగైన విద్యను అందించడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

# రూ 4.30కోట్లతో బీటి రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన

**-గిరిజన తండాల అభివృద్ధి లక్ష్యం**

**-తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల రహదారులు సైతం అభివృద్ధి చేస్తాం**

**-తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**



**పెద్దేముల్ ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలంలోని రోడ్ల అభివృద్ధికి ఎన్ని నిధులైన తీసుకొస్తానని తాండూర్ ఎమ్మెల్యే ఉయ్యాల మనోహర్ రెడ్డి చెప్పారు. బుధవారం రోజు మండలంలోని బుద్దారం గ్రామం నుండి పెద్దేముల్ తండా కెనాల్ వరకు రూ. 3 కోట్ల ఎస్ టి ఎస్ డి ఎఫ్ నిధులతో బీటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అలాగే పెద్దేముల్ మండలం బాయిమీది తండా నుండి షాదీపూర్ గ్రామం(కర్ణాటక) వరకు కూడ రూ. 1కోటి 30 లక్షల ఎస్ టి ఎస్ డి ఎఫ్ నిధులతో బీటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసామని చెప్పారు. ప్రస్తుతం ఈ పనులకు టెండర్లు కూడా పూర్తి అయ్యాయని త్వరలోనే రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభిస్తామని చెప్పారు. తాండూర్ నియోజకవర్గంలోని అన్ని గిరిజన తండాలకు తారు రోడ్లు నిర్మించడంతోపాటు గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు తారా సింగ్, కాంగ్రెస్ నాయకులు గాజీపూర్ నారాయణరెడ్డి, మంబాపూర్ నారాయణ రెడ్డి, మల్లేశం,స్థానిక సర్పంచులు, పలువురు నాయకులు అధికారులు ఉన్నారు.

# రూ 1 కోటి 80 లక్షల బీటీ రోడ్డు శంకుస్థాపన

**-గిరిజన తండాల అభివృద్ధికి కృషి చేస్తా**

**-తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**



**తాండూరు ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి :-** తాండూరు మండలం రాంపూర్ మీది తండ గ్రామానికి బీటి రోడ్డు నిర్మాణం పనులు చేసేందుకు రూ 1 కోటి 80 నిధులు మంజూరు అయ్యాయని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చెప్పారు. తాండూర్ మండలంలోని వీరా రెడ్డి పల్లి లింక్ రోడ్డు నుండి రాంపూర్ మీది తండా,రాంపూర్ కింది తండా వరకు రూ. 1కోటి80 లక్షల ఎస్ టి ఎస్ డి ఎఫ్ నిధులతో బీటి రోడ్డు నిర్మాణం పనులకు స్థానిక సర్పంచ్ పట్లోళ్ల వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తులసీరామ్ ల తో కలిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తాండూరు నియోజకవర్గంలోని గిరిజన తండాలకు తారు రోడ్లు నిర్మించడంతోపాటు అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తానని చెప్పారు. ఎన్నో ఏండ్లుగా గిరిజన తండాలు అభివృద్ధికి నోచుకోవడం లేదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షుడు ధారాసింగ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఉత్తం చందు, జిల్లా మహిళా నాయకురాలు శోభారాణి,తాండూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్,నాయకులు నారాయణరెడ్డి, వీర రెడ్డి పల్లి సర్పంచ్ పురుషోత్తం రెడ్డి,చిట్టి ఘనాపూర్ సర్పంచ్ పటేల్ విజయ్ కుమార్, చంద్రవంచ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, రాంపూర్ తాండ పెద్దలు పరశురాం నాయక్, రాము,పలు గ్రామాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# మాట ఇచ్చి మాట తప్పని సర్పంచ్

## ఆడపిల్ల పెళ్లికి అండగా నిలిచిన సర్పంచ్ --

## హామీని నిలబెట్టిన గుజ్జరి కిష్టయ్య

**మోమిన్ పేట్ ఏప్రిల్ 8( ప్రజా జ్యోతి)** గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ముందుండే నాయకత్వాన్ని మరోసారి చాటుతూ కేసారం గ్రామ సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య ఆడపిల్ల పెళ్లికి ఆర్థిక సహాయం అందించారు. గ్రామానికి చెందిన లక్ష్మీగారి సుమలత వివాహం సందర్భంగా, ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ రూ. 25,000 చెక్కును సర్పంచ్ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా పెళ్లికూతురు తల్లి బందమ్మ, తండ్రి అంతయ్య సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఆడపిల్లల పెళ్లిళ్లలో ఎదురయ్యే ఆర్థిక భారం తగ్గించేందుకు ఇలాంటి సహాయం ఎంతో ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు.గ్రామ అభివృద్ధితో పాటు సామాజిక బాధ్యతలను కూడా సమానంగా నిర్వర్తిస్తున్న సర్పంచ్ గుజ్జరి కిష్టయ్యపై గ్రామస్తులు ప్రశంసలు కురిపించారు. పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండటం ఆయన నాయకత్వానికి నిదర్శనంగా నిలుస్తోందని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, వార్డు సభ్యులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

